



# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 21 నవంబర్ 2025


## చిన్నారుల భవిష్యత్తుకు...

# గ్యారంటీ ఎవరు...?

### సల్మాన్‌కుంటతండాకి బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులతో ప్రభుత్వ పాఠశాలలో నివాసం



**టేక్మాల్ మేజర్ న్యూస్.**

మండల పరిధిలోని సల్మాన్ కుంట తండాకు చెందిన కొందరు మధ్యవర్తులు బీహార్ రాష్ట్రానికి చెందిన సుమారు ఒక 20 నుంచి 30 మంది కూలీలను తీసుకువచ్చి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూలీ కోసం తీసుకువచ్చి సల్మాన్ కుంట తండాకు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలో నివాసం ఇచ్చి పక్కనే చిన్నారులు చదువుకుంటున్నారు వారి భవిష్యత్తుకు ఎవరు గ్యారెంటీ...ఈ రోజుల్లో ఎన్నో జరుగుతున్న సమాజంలో వీళ్ళ భవిష్యత్తుకు పాఠశాల ఉపాధ్యాయులు. వారి బంగారు భవిష్యత్ కి బాధ్యతగా నిర్వహిస్తున్నారా. అనేది సమాజం చూస్తూ ఉంటుంద.... ఈ రోజుల్లో జరుగుతున్న ఇతర రాష్ట్రాల తీసుకువచ్చి చిన్నారుల పై ఏ క్షణం ఏం జరుగుతుందో తెలవని

మిగతా 2 లో..

# ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి

**సోషల్ మీడియాకు దూరంగా ఉండండి, నిరంతరం శ్రమించండి విద్యార్థులకు కలెక్టర్ సూచనలు.**

**లక్ష్యసాధనకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది.**

**బాలల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవాధికార సంస్థ కట్టుబడి ఉంది. సౌజన్య.**

**బాలసదనంలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం.**


**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి బాలసదనంలో ప్రపంచ బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా




మిగతా 2 లో..



## త్వరలో నర్మెట్ట ఆయిల్....

# ఫ్యాక్టరీ ప్రారంభం

### ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో రూ. 300కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆయిల్ పామ్ ప్యాక్టరీని గురువారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్, డ్రైనేజీ నిర్మాణాల వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. రహదారి వెంబడి చెట్ల పొదలు తొలగించాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వివిధ జిల్లాల నుండి తరలివచ్చే ప్రజల వాహనాలను నిలిపేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. వాహనాలను నిలిపేందుకు ఫ్యాక్టరీ పక్కన గల టీజీఐఐసీ స్థలన్ని చదును చెయ్యాలని తెలిపారు. వీఐపీ వాహనాలను నిలిపేందుకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించాలని చెప్పారు. ముఖ్యమంత్రి ఫ్యాక్టరీ ప్రారంభం కోసం వచ్చే హెలికాప్టర్ దిగేందుకు అవసరమైన హెలిప్యాడ్ సిద్ధం చేయాలని రహదారులు భవనాల అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఫ్యాక్టరీ ప్రారంభానికి సంబంధించిన పనులను



మిగతా 2 లో..

# ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి



(మొదటి పేజీ తరువాయి..)

లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ. బాలసదనం విద్యార్థులు అనాథలమని అధైర్యపడకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి, నారాయణఖేడ్ పట్టణాల్లో బాలసదనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మీకు అండగా ఉంటుంది. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి" అని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల సురక్షిత జీవనం కోసం ప్రభుత్వం అన్ని విధాల రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా నుండి దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా చెప్పాలని సూచించారు. ఇక్కడున్న పిల్లలందరూ అడాప్ట్ అయ్యి తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లే రోజు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుంది అని కలెక్టర్ అన్నారు. బాలసదనాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, కస్తూరిబా స్కూళ్లు సహా జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివే అవకాశం బాలసదనం విద్యార్థులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు డా. చక్రపాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లపై మళ్లీ ఉత్కంఠ

## సర్పంచ్ ఎన్నికల దిశగా వేగం పెంచిన ప్రభుత్వం

## ఎలక్షన్ కమిషన్ కేబినెట్ నిర్ణయం: పార్టీ తరపున బీసీలకు 42% రిజర్వేషన్

## పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు?

**కొండాపూర్ మేజర్ న్యూస్**



రాష్ట్రంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలపై మరోసారి ఉత్కంఠ నెలకొంది. డిసెంబరు లోపు ఎన్నికలు నిర్వహించాలనే రాష్ట్ర కేబినెట్ నిర్ణయం అనంతరం ఎన్నికల కమిషన్ వేగంగా ప్రక్రియను ప్రారంభించింది. నవంబర్ 21 వరకు ఓటరు జాబితా అభ్యంతరాలు స్వీకరించి, న తుది జాబితా విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. బీసీలకు 42% రిజర్వేషన్ స్పష్టత కోసం ఎదురు చూపులు కేబినెట్ ఆమోదించిన ప్రకారం పార్టీ తరపున బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయం

***పాత రిజర్వేషన్లేనా? రొటేషన్ విధానమా?***


గతంలో కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల రిజర్వేషన్ ప్రకారమా, 2011 జనాభా ఆధారంగా ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు ప్రకటించింది. పాత రిజర్వేషన్లు కొనసాగిస్తారా?లేదా రొటేషన్ విధానాన్ని మార్చి కొత్తగా అమలు చేస్తారా?ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఉన్న గ్రామాలు అలాగే ఉంటాయా?బీసీ 42% అమలులో కొన్ని గ్రామాలు అన్‌రిజర్వ్డ్ అవుతాయా?అనే ప్రశ్నలు ఆశావాహుల్లో ఉత్కంఠ పెంచుతున్నాయి. గ్రామాల్లో అభ్యర్థులలో ఆందోళన%-%ఆశావాదం కలగలసిన వాతావరణం పోటీకి సిద్ధమవుతున్న ఆశావాహుల్లో సందిగ్ధత నెలకొంది. ఏ గ్రామం ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందన్న స్పష్టత రానంతవరకు అభ్యర్థులు నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి. రిజర్వేషన్ జాబితా అధికారికంగా విడుదలయ్యే వరకు ఈ ఉత్కంఠ కొనసాగుతుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# చిన్నారుల భవిష్యత్తుకు... గ్యారంటీ ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి..)



పరిస్థితి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి చిన్నారులపై అగైత్యాలకు పాల్పడుతున్న ఇప్పటికీ కూడా మనం చూస్తూ ఉన్నామంటే అది మన విజ్ఞతకే వదిలేయాలి... మన సంపాదన కోసం రేపటి చిన్నారుల భవిష్యత్తు బలి పెడతారా. ఇక ఈ పాఠశాల ఉపాధ్యాయులకి వదిలేయాలి ఈ విషయం ఉన్నత అధికారులు స్పందించి వెంటనే పాఠశాలల ఉన్న బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులను అక్కడి నుంచి వేరే చోటుకు పంపియాలని. మండల విద్యాధికారి కనీసం ఈ మాత్రం పర్యవేక్షణ లేకుండా ఉండటం చాలా విచిత్రకరమైన విషయమని ఆరోపణలు వస్తున్నాయి



# త్వరలో నర్మెట్ట ఆయిల్.... ఫ్యాక్టరీ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)



పక్కా ప్రణాళికలతో పగడ్బందిగా సిద్ధం చేయాలని ఆయిల్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రారంభానికి ఫ్యాక్టరీని సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచనలకు రెక్కలిచ్చిన బాల సైన్స్ ఫెయిర్....

## సైన్స్ తో చిన్నారుల స్నేహం... అద్భుతమైన బాల వైజ్ఞానిక ప్రదర్శన...

## అరిజిన్ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది....



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లాలో జరిగిన 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలు, 2025-26 పోటీలలో పటాన్ చేరు పట్టణ పరిధిలోని ఆరిజిన్ పాఠశాల విద్యార్థి రూపొందించిన వినూత్న ప్రాజెక్టు, పెప్పర్ స్ప్రే మెకానిజం, హాయ్ ఇంటెన్సిటీ బ్లైండింగ్ ఎల్ఈడి, సేఫ్టీ ట్రిగ్గర్ సిస్టం, లైట్ వెయిట్ ప్రొటెక్టర్ డిజైన్ వంటి, ప్రత్యేక లక్షణాలు ఉండటం వల్ల జడ్జిలను ఆకట్టుకుంది. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థుల కొత్త ఆలోచనలు ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ాల శాస్త్రవేత్తల ప్రతిభతో నిండిన ప్రదర్శన సైన్స్ పై మరింత ఆసక్తి రేకెత్తించింది. సైన్స్ పట్ల ఆసక్తితో విద్యార్థి రూపొందించిన ఆవిష్కరణ రాష్ట్ర స్థాయిలో అరిజిన్ స్కూల్ కు ప్రతిష్ట తెచ్చింది. పాఠశాల మేనేజ్మెంట్ విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ ప్రత్యేకంగా సత్కరించింది. స్టేట్ పోటీలో పాల్గొనే అవకాశం రావడంతో విద్యార్థు తల్లిదండ్రులు గురువులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతుల మీదుగా అవార్డును సొంతం చేసుకుంది.

# ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచుకోండి





**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించేందుకు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని పంచవటి సరస్వతి ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా, గణేష్ మహారాజ్, బోరంచ మల్లయ్య స్వామిలు పిలుపునిచ్చారు. మండలంలోని మరియంపూర్ శ్రీ వీరభద్రేశ్వర ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో గురువారం నాడు రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత భక్తులే కాకుండా కర్నాటక, మహారాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామి వారి ఆశిస్సులు అందుకున్నారు. ఇందులో భాగంగా ఆలయానికి వచ్చిన భక్తులకు బీదర్ కు చెందిన జలాదే శారద బుక్ స్టాల్ యజమాని శివలింగప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాలు గత పదిహేళ్లుగా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే భక్తిద్వారా జ్ఞానాన్ని సంపాదించి ముక్తి మార్గంలో పయనించేలా ఇతరుల్లో చైతన్యం తీసుకవచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుండాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

నేరాలను కట్టేందుకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని హద్నూర్ ఎస్ఐ సుజిత్ అన్నారు. గురువారం నాడు హద్నూర్ పీఎస్ లో స్థానిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మారుతున్న కాలానికనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమోరాలు అందుబాటులోని వస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నేరాలను నియంత్రించేం దుకు, అసాంఘికకార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో ఆయా కార్యాలయాలు, బ్యాంకులు, ఇళ్లల్లో. పాఠశాలల్లో దొంగతనాలు జరిగితే దొంగలను పట్టుకునేందుకు సులభతరమవుతుందన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తాగునీటి ఎద్దడికి ప్రభుత్వం కృషి



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

మండలంలోని మొగ్దుంపల్లి గ్రామంలో తాగునీటి అవసరాల కోసం రాష్ట్ర వైద్య. ఆరోగ్య శాఖ మంత్రి దామోద రాజనర్సింహ్మా సహకారంతో బోరు మంజూరైంది. ఈ సందర్భంగా గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ బోరు మోటరు వేయించి మాట్లాడారు. మంత్రి దామోదర సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందుల్లేకుండా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్పల్లి సంగన్న, కార్యదర్శి నర్సింలు, షఫీయొద్దిన్ , చాంద్ పాషా, ఎంపల్లి నాగిశెట్టి, చెల్మెడ వీరన్న , బాయికాడి ఈశ్వరప్ప, ప్రమోద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రీడ రంగంలో పటాన్ చేరు రైజింగ్ స్టార్...

## మెదక్ అండర్ 17 జట్టులో చోటు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 క్రికెట్ జట్టుకు పటాన్చెరు పట్టణానికి చెందిన విద్యార్థి ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిఏటా నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ క్రీడలలో భాగంగా అండర్ 17 ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు బుధవారం సాయంత్రం మెదక్ పట్టణంలో నిర్వహించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఏపీఆర్ కాలనీకి చెందిన ప్రభాకర్ రెడ్డి కుమారుడు శ్రీజన్ రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీజన్ తల్లిదండ్రులు మాట్లాడుతూ.. క్రీడారంగంలో కొడుకు సాధించిన విజయంతో తల్లిదండ్రుల కళ్ళలో ఆనంద భాష్పాలు వెళ్ళు వేత్తాయి. అండర్ 17 జట్టులో చోటు దక్కడంతో కుటుంబ సభ్యులు భావోద్వేయానికి లోనయ్యారు. శ్రీ జన్ రెడ్డి కటోర శ్రమ ఫలించడంతో తల్లిదండ్రులు గర్వంగా ఉంది అని అన్నారు. సెలక్షన్ అధికారుల ప్రశంసలు తల్లిదండ్రుల ఆనందానికి మరింత రెక్కలు వచ్చాయి అని తెలిపారు. సెలెక్ట్ వెనుక తమ మద్దతు ఉన్నందుకు సంతోషంతో కన్నీళ్లను ఆపుకోలేకపోయామని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించాలన్న లక్ష్యంతో వారికి సాహిల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.



# మద్యం దుఖనాలను ప్రధాన రహదారి నుండి దూరంగా ఏర్పాటు చేయండి

## ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందచేసిన బీజేపీ నాయకులు



**జిన్నారం మేజర్ న్యూస్:** మద్యం దుఖనాలను ప్రధాన రహదారి నుండి దూరంగా ఏర్పాటు చేయండి అంటూ గురువారం ఎక్సైజ్ అధికారులకు బీజేపీ నాయకులు వినతి పత్రం అందచేసారు. ఆ వినతిపత్రంలో తెలంగాణ ప్రభుత్వం కొత్త మద్యం విధానాన్ని ప్రకటించి 01.డిసెంబర్ 2025 నుండి కొత్తగా మద్యం దుకాణాలని ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది అయితే బొల్లారం మున్సిపల్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలనుండి ప్రజా నివాసాల మధ్యలో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలకి చాలా ఇబ్బందులు కలగడమే కాకుండా మద్యం దుకాణాలు ప్రధాన రహదారిలో ఉండడం వలన ట్రాఫిక్ సమస్యలు ఎర్పడుతున్నవి ముఖ్యంగా ఆ దారిలో మహిళలు విధులు నిర్వహించడానికి పరిశ్రమలకు పోయే అప్పుడు చాలా ఇబ్బంది గురి అవుతున్నారు కావున అదికారులు తక్షణమే స్పందించి ప్రజలకు మహిళలకు సాయంత్రం వేళలలో ట్రాఫిక్ జామ్ వలన కలిగే అసౌకర్యం పైన చర్యలు తీసుకోని ప్రజలకు మేలు చేయాలని మాయొక్క మనవి అని ఆ వినతిపత్రంలో పేర్కొనట్టు బీజేపీ నాయకులు తెలిపారు. అదేవిదంగా మున్సిపల్ పరిధిలో గల్లీ గల్లీ కి ఒక బెల్ట్ షాప్ వుంది దానివలన ఏ సమయంలో అయిన మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నవి కార్మికులు ఎక్కువగా నివసించే ఈ బొల్లారం ప్రాంతంలో చాలా మంది మద్యానికి బానిసలుగా మారి ఎన్నో జీవితాలు వీదిన పడిన సందర్భాలు ఉన్నాయి కావున తక్షణమే స్పందిచాలని మాయొక్క మనవి అని అధికారులకు తెలిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ చారి ఉన్నారు.

# నిరుపేద పిల్లలకు అంగన్వాడీ సెంటర్లలో ఆదర్శ చదువులు


## పుల్కల్లో ఏళ్ల తరబడి అద్దె భవనాలలో అంగన్వాడి కేంద్రాలు .........

## అంగన్వాడి సొంత భవనాలను నిర్మించాలని తల్లిదండ్రులు ప్రభుత్వానికి డిమాండ్.......

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

మండల కేంద్రంలో నాలుగు అంగన్వాడి సెంటర్లలో ఒకటి మాత్రమే ప్రభుత్వ అంగన్వాడి భవనం ఉన్న మిగతా మూడు సెంటర్లు అద్దె భవనాలలో నడిపిస్తున్నారు నిరుపేద కుటుంబాల చిన్న పిల్లలను అంగన్వాడి సెంటర్కు వచ్చే విధంగా ఆకర్షింపజేస్తున్న అంగన్వాడి టీచర్లకు పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఒక్కో సెంటర్లో 20 మందిపైనే పిల్లలు తల్లిదండ్రులను విడిచి పాఠశాల లో ఎక్కువగా ఉండటానికి ఇష్టపడుతున్న చిన్నారులను చూసి తల్లిదండ్రులు చాలా సంతోషపడుతున్నారు నిరుపేద కుటుంబాలకు చెందిన పేద పిల్లలు కావడంతో అంగన్వాడి సెంటర్లలో ఎక్కువగా అడ్మిషన్ అవుతున్నారు కానీ ప్రభుత్వపరంగా ఇప్పటివరకు సొంత భవనాలు లేకపోవడం చాలా బాధాకరం రెండు సెంటర్లల యందు ఆయాలు లేక టీచర్లే ఆయాలుగా మారుతు పిల్లలకు సేవ చేస్తున్న తీరు అభినందనీయమని తల్లిదండ్రులు కొనియాడుతున్నరు చదువులు నేర్పే టీచర్లు ఆయాలుగా కూడా చేయడం వారికి కష్టతరమైన పని అయినా పిల్లల భవిష్యత్తు కోసం వారు సేవ చేస్తున్నరు ప్రభుత్వం వారి కష్టాన్ని అర్థం చేసుకొని పిల్లల సంతోషం కోసం మరింతమంది పిల్లలు ఎక్కువగా అంగన్వాడి సెంటర్ కు వచ్చే విధంగా తొందరగా ఆయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వపరంగా సొంత భవనాలను నిర్మించాలని పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్లు ప్రభుత్వానికి మనవి చేస్తున్నారు దీనిపై ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తారని తల్లిదండ్రులు కోరుతున్నారు.





## వీరభద్రుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రేశ్వరుడికి కార్తీకమాసం ముగింపు,చివరి అమావాస్య సందర్భంగా అర్చకులు అభిషేకం,అలంకరణ,ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక,మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీభద్రకాళీ సమేత వీరభద్రేశ్వరుడి దర్శనానికి బారులు తీరి మొక్కులు చెల్లించుకున్నారు,ఆలయ సన్నిధిలో కుప్పనగర్ వాస్తవ్యులు షెట్కార్ మణయ్య వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాదా వితరణ గావించారు.



## మీసేవ సెంటర్లను తనిఖీలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, చింతల్ ప్రాంతాల్లోని రెండు మీసేవ సెంటర్లను తహసిల్దార్ అశోక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లు నిర్ణీత సమయాలకు సేవలు అందిస్తున్నారా, వినియోగదారులకు అవసరమైన దరఖాస్తు వివరాలను స్పష్టంగా అందిస్తున్నారా అన్న విషయాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను తప్పనిసరిగా బోర్డు రూపంలో ప్రదర్శించాలని, ప్రజలకు సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్ పౌర సేవల ప్రక్రియను సిబ్బందికి వివరించి పారదర్శకంగా పని చేయాలని సూచించారు.

## కార్తీక మాస వనభోజనాలు.

**రామాయంపేట మేజర్ న్యూస్**



కూడ వెల్లి వాగు సమీపంలో మహిళా భక్తుల వనభోజనాలు.రామాయంపేట: పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో కార్తీక మాస పూజల్లో పాల్గొన్న భక్తులు గురువారం వనభోజనాలకు వెళ్లారు. నెల రోజులపాటు పత్తినిత్యం శివునికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస ముగింపు సందర్భంగా భూంపల్లి మండల పరిధి కూడా వెల్లి వాగు వద్ద మహిళా భక్తులు చేసుకున్నారు.

# శత జయంతి వేడుకల్లో శోభ....

## ఐఐటి చుక్క రామయ్యకు ఇష్టా విద్య సంస్థల శతాభిషేక వందనం...







**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఇష్ట విద్యాసంస్థల ఫౌండర్ మాజీ ఎమ్మెల్సీ అన్ని వర్గాల పేద విద్యార్థులకు ఐఐటిని పరిచయం చేసిన వ్యక్తి డాక్టర్ ఐఐటి చుక్క రామయ్య జన్మదిన వేడుకలు ఇష్ట విద్యాసంస్థల ఆధ్వర్యంలో బీరంగూడ బ్రాంచ్, పటేల్ కూడా బ్రాంచ్, సంగారెడ్డి బ్రాంచ్, పటాన్చెరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఇష్ట విద్యా సంస్థల చైర్మన్ కార్తీక్ కోట, ఇష్ట విద్య సంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్, ఇష్ట విద్యా సంస్థల అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్, ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ... జ్ఞాన దీప్తికి శతకోటి వందనాలు చుక్క రామయ్య 100వ జయంతి ఉత్సవాలు ఇష్ట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాం. విద్యకు వసంతం నింపిన మహానీయుడికి శతాభిషేక వేడుకలు ఇష్ట ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించామని ఆయన అన్నారు. విద్యార్థులు గురువులు కలిసి చుక్క రామయ్య జీవితం సేవలపై ప్రసంగాలు చేసి ఆయన స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని స్మరించారు. ఈనాటి విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేని విద్యను అందించడమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. ఆయన ఆశయానికి తగ్గట్టుగా ఇష్ట విద్యాసంస్థల యాజమాన్యం ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇష్ట విద్యా సంస్థల సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, రజిత విజయభాస్కర్ రెడ్డి తులసి పవన్ కుమార్ ఇబ్రహీం రమేష్ వెంకటరెడ్డి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి గీతాలాపనకు సిద్ధమైన వేదిక



## ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చెరువు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్చెరువు పట్టణంలోని నోవా పాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చి దిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శబ్ద వ్యవస్థ స్టేజ్ సెటప్ పాల్గొని వారి కూర్చోటాలు వంటి అంశాలను పూర్తిగా ఆయన పరిశీలించాలని తెలిపారు. దేశభక్తి గీతాలు మరింత ఉత్సాహం రేకెత్తేలా వాతావరణాన్ని సజావుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. పార్కింగ్ నీటి సదుపాయం ప్రజల రాకపోకలకు సంబంధించి అధికారులు పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన కోరారు. విభిన్న పాఠశాలల విద్యార్థులు పాల్గొనబోతుండడంతో వారికి అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులకు ఆయన ఆదేశించారు. వందేమాతరం గీతాలపన ద్వారా దేశభక్తి సందేశం ప్రతి ఇంటికి చేరాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రభాకర్ సిఐ వినాయక రెడ్డి జాతీయ రహదారుల సంస్థ డి రామకృష్ణ విజయ్ కుమార్ విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌కు స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.....

**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్.....**



కాంగ్రెస్ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్ కి గౌడ్ ను మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తో పాటు నర్సాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ లు నర్సాపూర్ పట్టణంలో స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు సోంపేట మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ బలగాముకి అమ్మవారికి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పూజలో కార్యక్రమంలో పాల్గొన్నారు



## మంజీరవిద్యాలయం విద్యార్థులు రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఎంపీక

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట పట్టణం లోని మంజీర విద్యాలయం కు చెందిన పి. అభి వరుణ్, డి. వినయ్ మరియు స్టాండ్ బై గా వి. కార్తీక్ లు బుధవారం ఎస్ జీఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయిల అండర్ - 17 క్రికెట్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల చివరి వారంలో జడ్చర్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ఉపాధ్యాయ బృందం పీఈటీలు అనిల్ మరియు శ్రీశైలం లు ఎంపికైన విద్యార్థులని అభినందించి హర్షం వ్యక్తం చేశారు

## డీసీసీబి సేవలను వినియోగించుకోవాలి

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

డీసీసీబి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డీసీసీబి మేనేజర్ ఖలీమొద్దిన్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించారు. స్వర్ణనిధి డిపాజిట్ పథకం ద్వారా 444 రోజులకు అధిక వడ్డీ అందిస్తున్నామని, వ్యవసాయ, వ్యాపార, వాణిజ్య రుణాలు, గోల్డ్ రుణాలు. విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు అందిస్తున్నామన్నారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ రవీందర్, ఫీల్డ్ ఆఫీసర్ భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం.




**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణ ప్రదేశంలో కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ పద్మ,ల కుమార్తె సంజన పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం కంకణబద్ధులం అవుతున్నామన్నారు. కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ సహకారంతో షెడ్డు నిర్మాణానికి ముందుకు రావడం శుభ పరిణాయమని వారికి వారి కుటుంబ సభ్యులకి అయ్యప్ప కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు లాయర్ జనార్ధన్ రెడ్డి,నవీన్ రెడ్డి, విరమల్లు బాలకృష్ణ, యాద గౌడ్,దేశెట్టి సిద్ధ రాములు,నాయిని వెంకటేశం, రామచంద్రం,బాల్ రెడ్డి,వినోద్, బిక్షపతిగౌడ్, రమణ,ప్రణయ్ గౌడ్, ధనంజయ, నరేష్ గౌడ్, తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపి గౌడ్,మధు గౌడ్,గ్రామస్తులు పంజా మహేందర్, చల్మేటి నరేందర్, రెడ్డి శెట్టి రవీందర్, మావురంరాజు,శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన రామిండ్ల యాదగిరి వయసు 35 సం:: బుధవారం రోజున అకస్మాత్తుగా హార్ట్ స్ట్రోక్ రావడం వల్ల మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ బిఆర్ఎస్ నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో మృతిని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా మేము అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు. నియోజకవర్గం లోఎవరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంటరెడ్డి తిరుపతిరెడ్డికి టిఆర్ఎస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఎక్కడ ఏ చిన్నపాటి కష్టం ఎవరికైనా వచ్చిన వెంటనే స్పందించి తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న తిరుపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గయ్య, ఎల్లం యాదవ్,మంగలి నరసింహులు ఎండి హబీబ్, మెట్టు లింగం, మెట్టు బాలయ్య,మెట్టు రాజు, పంగ రాజు, మన్నె రవి, బాల నర్సు, పాల్గొన్నారు.

# రైతుల ఆదాయం పెంపు లక్ష్యంగా అవగాహన కార్యక్రమం




**రామాయంపేట మేజర్ న్యూస్**

రైతుల ఆదాయాన్ని పెంపొందించే దిశగా గురువారం రామయంపేట రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యానవన మరియు సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు మరియు ఇతర పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, మరియు పంటల నిర్వహణలో పాటించవలసిన మెలకువలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మరియు జిల్లా ఉద్యానవన %d% పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్ రీ ప్రతాప్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూరైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలంటే దీర్ఘకాలిక పంటల వైపు దృష్టి పెట్టాలని,అంతర పంటలను సాగుచేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని,ఎరువులు, పురుగుమందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చులు పెరగడమే కాకుండా నేల నీటి కాలుష్యానికి దారి తీస్తుందని,పురుగుల రోగనిరోధకత పెరిగిపోయి రైతులు మరింత ఖరీదైన మందులు ఉపయోగించే పరిస్థితి వస్తుందని తెలిపారు. అందువల్ల వ్యవసాయ శాఖ సూచనల మేరకే ఎరువులు-పురుగుమందులు వినియోగించాలని రైతులకు సూచించారు. జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చట్టం రూపొందించిందని,పండించిన పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా కనీస ధర హామీ ఇస్తోందని,మండల స్థాయిలో సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అతను మరింతగా మాట్లాడుతూ ు ఆయిల్ పామ్ ఒక దీర్ఘకాలిక పంట కాబట్టి 30 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చని, ఒక్క ఎకరాకు కేవలం 57 మొక్కలు మాత్రమే నాటితే సరిపోతుందని, మిగతా ఖాళీ ప్రదేశాల్లో అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం సాధ్యమవుతుందని రైతులకు వివరించారు. సబ్సిడీపై మొక్కలు మరియు డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ రాజ నారాయణ మాట్లాడుతూ అన్ని పంటలలో తప్పనిసరిగా జింక్ సల్ఫేట్ వినియోగించాలని,చౌడు నేల సమస్య ఉన్న ప్రాంతాల్లో జిప్సం వాడాలని,ప్రతి మంగళవారం రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరవుతూ నూతన సాంకేతిక పద్ధతులు నేర్చుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహణ అధికారి, సహకార బ్యాంకు అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






# మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్..

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు గవర్నమెంట్ తెలంగాణ మోడల్ స్కూల్ కే జీ బీ వీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కు ఉపాధ్యాయులకు తెలియజేశారు. నేడు శుక్ర వారం రోజున తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేట నందు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయిలో నిర్వహిం చబడును. మీ పాఠశాలల విద్యార్థులను ఉదయం: 10 గంటలకు పదవ తొమ్మిదవ ఎనిమిదవ తరగతుల నుండి ఒక్కొక్క విద్యార్థులను తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేట కు తీసుకురావాల్సింది గా తెలియజేశారు. విద్యార్థుల యొక్క పేర్లతో పాటు పాఠశాల స్థాయిలో విజేతలు గా గెలుపొందిన విద్యార్థుల వివరాలు దుబ్బాక జె.వి.వి కన్వీనర్ ఎస్ బుచ్చిబాబు ప్రిన్సిపాల్ తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చ పేటలో సమర్పించగలరు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపబడునని తెలిపారు. సంప్రదిం చవలసిన ఫోన్ నెంబర్ 9966758514జిల్లా 9866864801ను సంప్రదించాలని కోరారు.

# హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజ్ చెల్లిస్తున్న గుండెల కర్ణాకర్..



**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

విద్యార్థులందరూ మంచిగా చదువుకొని అందరూ 500 పైన మార్కులు తెచ్చుకోవాలని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు కార్పొరేట్ పాఠశాలకు ఏమి తక్కువ కాదని దీటుగా పోటీ పడాలని గుండెల కరుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 10వ తరగతి మీ భవిష్యత్తుకు మొదటి మెట్టు మీరందరూ మంచిగా చదువుకోవాలని మీరు ఉన్నంత స్థాయిని అధిరోహించాలని విద్యార్థులతో మాట్లాడారు.గ్రామానికి మీయొక్క తల్లిదండ్రులకు స్కూలుకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కరుణాకర్ కోరారు. తల్లిదండ్రులకు చిన్న విజ్ఞప్తి 3 నెలలు మీ పిల్లలకు ఫోన్లు ఇవ్వడం గానీ టీవీలు పెట్టడం వీలైతే మూడు నెలలు టీవీ రీచార్జ్ చేయకండన్నారు. పెళ్లిళ్లకు ఫంక్షన్లకు పొలాల కాడికి పొమ్మని పని చెప్పకుండా మీరు కూడా విద్యార్థులతో ఎలా చదువుతున్నారో గమనించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్ గుండెల బాబు గంట అజయ్ జాలియం నవీన్ మల్లుగారి ప్రేమ్ గుండెల శ్రీకాంత్ ఆశంగారి కిషన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లీజ్ సార్ ఈ హెడ్మాస్టర్ మాకొద్దు...

## ఎంఈఓకు గోడును వెల్లబోసుకున్న విద్యార్థులు

**కుకునూరుపల్లి మేజర్ న్యూస్...**

చదువు చెప్పాల్సిన హెడ్మాస్టర్ కొడుతూ బూతులు తిడుతుందని ఎంఈఓ కు గోడును వెల్లబోసుకున్న విద్యార్థులు ఈ ఘటన సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగింది.ఎంఈఓ బచ్చలి సత్తయ్య పాఠశాల సందర్శనలో భాగంగా ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఎంఈఓకు వారి బాధను తెలుపుతూ ఈహెడ్మాస్టర్ సరళ కుమారి మేడం మాకు వద్దు సార్ అంటూ ఇష్టం వచ్చినట్టు చేతిమట్టల మీద కొడుతుంది.బూతులు తిడుతుందని ఈకర్రలతో కొడుతుందని విద్యార్థులు ఎంఈఓకు చూపించారు.కనీసం ఇంటర్వెల్ సమయంలో గంట కూడా కొట్టనివ్వదు సార్ మూత్ర విసర్జన దుస్తుల్లోనే పోసుకుంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.క్లాస్ రూమ్ లో పాఠాలు బోధించాల్సింది పోయి బయట వరండాలో చెబుతుంది.మాకు అర్థం అవడం లేదు మేడం అని చెబితే కొడుతుంది బూతులు తిడుతుందని ఏడ్చుకుంటూ ఎంఈఓ కు వెల్లడించారు.




# రోడ్ల దుస్థితి గురించి మంత్రిని కలిసిన జేఏసీ నాయకులు.



**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

దుబ్బాక నియోజక వర్గంలో మిరుదొడ్డి మండల పరిధిలోని అందె గ్రామానికి చెందిన రోడ్ల దుస్థితి గురించి హైదరాబాద్ సచివాలయంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అందె గ్రామానికి సంబంధించిన రోడ్ల దుస్థితి గురించి సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ ని కలసి. గ్రామానికి ఇరు ప్రక్కల ఉండే గ్రామాలకు మిర్ దొడ్డి మండల కేంద్రానికి వెళ్లడానికి ఉండే గ్రామ రోడ్ల పరిస్థితిల గురించి తెలియజేసారు. మారుమూల గ్రామమైన అందే నుండి మిరుదొడ్డి వరకు పంచాయతీరాజ్ రోడ్డు అందే నుండి తిమ్మాపురం వరకు ఆర్ అండ్ బి రోడ్డు గత 25 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు పూర్తిగా కంకర తేలి గుంతల మాయమయ్యాయన్నారు. ఈ రోడ్డు పైన వెళ్లే విద్యార్థులు రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతూ నిత్యం నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక రోడ్డు ప్రమాదాల గురవుతున్నామని తెలియజేశారు. ఈ గ్రామానికి సంబంధించిన రోడ్లను ఎచ్ ఏ ఎం ప్రాజెక్టులో ఫేస్ వన్ చేర్చాలని అందే గ్రామానికి రోడ్లు వేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అందే జేఏసీ కన్వీనర్ వారాల రాజకుమార్ అందె ప్రవీణ్ సోమేశ్వర్ రెడ్డి రాజు పరశురాములు శంకర్ నరసింహులు సంతోష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య అన్నదానం మహాభాగ్యం...

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్**

కార్తీక అమావాస్య సందర్భంగా ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొద్దుటూరి శ్రీనివాస్ తల్లిదండ్రులు రాజయ్య సుశీలమ్మ జ్ఞాపకార్థం గురువారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక అమావాస్య నాడు అన్నదానం మహాభాగ్యం,పూర్వీకులకు ఆత్మ శాంతి చేకూరుతుందని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వైశ్య సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక...

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

దుబ్బాక మండల పరిధిలోని చికోడ్ గ్రామంలో పదవ తరగతి చదువుతున్న కాసారం కీర్తన చీకోడ్ ఉన్నత పాఠశాల నుంచి ఈ నెల 15న ప్రజ్ఞాపుర్ హై స్కూల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 నెట్బాల్ ఎంపికలో పాల్గొని తన ప్రతిభను నిరూపించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడాన్ని గమనించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.విద్యార్థిని ప్రతిభను కొనియాడారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**మేజర్ న్యూస్, నంగునూరు:-** ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల వివరాలను నమోదు చేయడంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం సిబ్బందితో మాట్లాడారు. రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ధాన్యం డబ్బుల చెల్లింపు వివరాలను ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలను ట్యాబ్ లో నమోదు చేయడంలో జాప్యం కాకుండా చూసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ డీఎంను ఫోన్ లో ఆదేశించారు. కొనుగోలు చేసిన వడ్లను లారీలలో అంక్షాపూర్ లోని ఉమా మహేశ్వర బియ్యం మిల్లు, ముంద్రాయిలోని శ్రీనివాస్ బియ్యం మిల్లులకు పంపిస్తున్నట్లు కొనుగోలు కేంద్రం సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రైతులు వాతావరణ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తాయని, రాత్రి సమయంలో రైతులు ధాన్యం రాశులపై టార్పాలిన్ కవర్లు కప్పుకోవాలని సూచించారు. తేమశాతం రాగానే వెంటనే గోనె సంచులలో నింపి లారీల్లో లోడ్ అయ్యేలా పని చేయాలని కొనుగోలు కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.

# విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించాలి



**మేజర్ న్యూస్, నంగునూరు:-** పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎదిగే పిల్లలయినందున వారికి సరైన పౌష్టికాహారం అందించాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, పప్పు, కాకరకాయ, సాంబారు, గుడ్డు వండినట్లు వంట సిబ్బంది తెలపారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యతను మెరుగు పరచాలని చెప్పారు. పప్పులో ఆకుకూరలు వేసి రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. బాలికలు ఎదిగే పిల్లలనీ, సరయిన పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులకు నెయ్యి పెట్టాలని సూచించారు. కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు నెయ్యి వడ్డించారు. విద్యాలయంలో 260 గాను 230 మంది విద్యార్థులు హాజరయ్యారని ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి కలెక్టర్ కు తెలిపారు. సంఖ్యకు అనుగుణంగా మెనూ ప్రకారం ప్రకారం వంట సరుకులు అందించినట్లు తెలిపారు. కామన్ డైట్ మెనూ పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కూరగాయలు దొరకట్లేదని సాకులు చెప్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రిజిస్టర్ లు తనిఖీ చేశారు. రిజిస్టర్ రాయడంలో జాప్యం చేయవద్దని చెప్పారు. కేజీబీవీలో ప్రత్యేకాధికారి నుంచి నుండి వంట సిబ్బంది వరకు ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలకు తరుచూ ఆరోగ్య పరీక్షలు చేయాలని చెప్పారు. హిమోగ్లోబిన్ శాతం చెక్ చెయ్యాలని సూచించారు. హిమోగ్లోబిన్ శాతం తగ్గిన వారికి కొత్త డైట్ అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే దగ్గరలోని ప్రాంతీయ ఆసుపత్రికి పంపించాలని ఏఎన్ఎం ను ఆదేశించారు.



## సూర్య కథనానికి స్పందన..

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ

కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..

స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు పది రోజుల నుంచి రోడ్డుపైన పరదల ప్రవహిస్తున్న ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తైనా చూడకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కుకునూరుపల్లి మండలం మేదినీపూర్ గ్రామంలోని నల్లభీమా హోటల్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకై పది రోజుల నుంచి రోడ్డుపైన వృథాగా ప్రవహిస్తుంది. గ్రామంలో రెండు వాటర్ ట్యాంకులు సరిగ్గా నిండక నీటి కష్టాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజీ పనులను చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

కుకునూరుపల్లి మండలం మేదీనపూర్ గ్రామంలోని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పై ఐదు రోజుల క్రితం నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. నల్లభీమా హోటల్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పనులను పూర్తి చేశారు. అనంతరం వాటర్ ట్యాంకులకు నీటి సరఫరా చేశారు.

# బైక్ ను డీ కోన్న కారు.. భర్త మృతి..

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

**బార్య కు తీవ్ర గాయాలు**

**-జక్కాపూర్ గ్రామ శివారులో చోటు చేసుకున్న ఘటన**



బందువు చావుకోసం వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై వ్యక్తి మరణించిన సంఘటన నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... రాజన్నసిరిసిల్ల జిల్లా తంగేళ్ల పల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన జడల తిరుపతి (48), అతని బార్య రజిత లు







సిద్దిపేటలో బంధువులు చనిపోవడంతో బైక్ పై బయలుదేరారు. వారు జక్కాపూర్ గ్రామ శివారు కు చేరుకోగానే హైదరాబాద్ కు చెందిన తలారి హరికృష్ణ సిరిసిల్ల కు వెలుతూ తన కారు ను వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ, రాంగ్ రూట్లో వెళ్లి తిరుపతి బైక్ ను డీ కోట్టాడు. దీంతో బైక్ పై ఉన్న తిరుపతి గాల్లో ఎగిరి పడి అక్కడికక్కడే మృతి చెందగా, అతని భార్య రజిత(40) కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన ఆమె ను సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటన పై మృతుడి కుమారుడు శివరామ్ ఇచ్చిన పిర్యాదు మేరకు చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం 29,92,712

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్దిగాంచిన శ్రీఏడుపాయల వనదూర్గా మాత ఆలయ హుండిని గురువారం నాడు గొకుల్ షేడ్ లో లెక్కించారు. 101 రోజుల హుండీ ఆదాయం 29,92,713రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి చంద్రశేఖర్ తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమంనకు సహాయ కమిషనర్ సులోచన ఆద్వర్యంలో జరిగింది. ఈ హుండీ లెక్కింపును వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు హుండీని లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**
నారాయణఖేడ్ నియోజకవర్గ పట్టణంలోని జుక్కల్ శివారులోనీ కన్వెన్షన్ హాల్ వేదికగా గురువారం నారాయణఖేడ్, కంగ్టి, నిజాంపేట్,



నగల్ గిద్ద, మనూర్, సిర్గాపూర్ మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మొత్తం105మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం 56 చెక్కుల మొత్తం 1604000 రూపాయలు లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన నాటినుండి నేటి వరకు పేద ప్రజలు కొనేక సంక్షేమలను అందించింది కానీ టిఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుంది అని సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తుంది కానీ ప్రజలకు అంతా తెలుసు ఏ పార్టీ ఏం చేస్తుంది అని గత కొద్ది రోజుల క్రితం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 25 వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు గెలవడంతో టిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమైందని మరోసారి రుజువయింది ఎమ్మెల్యే మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు పేదలకు కడుపునిండా అన్నం పెరట్టాలన్న ఉద్దేశతో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూన్నామని అలాగే 10 సంవత్సర కాలం నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నిజం చేసి తన రేషన్ కార్డులను అందిస్తున్నామని అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల పేదలకు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు తొందరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరలో ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించవలసింది ఎమ్మెల్యే సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దళిత జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షులుగా మంత్రి వివేక్ వెంకటస్వామి

### దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు తన సంపూర్ణ మద్దతు

### గడ్డం వివేక్ వెంకటస్వామి కార్మిక, మైనింగ్ శాఖ, జియాలజీ శాఖ మంత్రి

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**
దళిత జర్నలిస్టు ఫోరం గత పదేళ్లలో జర్నలిస్టుల హక్కుల కొరకై ఎంతో పోరాటం చేశామని, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు. దళిత జర్నలిస్ట్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కార్మిక, మైనింగ్ శాఖ, మరియు జియాలజీ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... దళిత జర్నలిస్టు ఫోరం సభ్యుల డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారి సమస్యలను పరిష్కరిస్తారని, ఫోరం సభ్యులకు తను ఎల్లవేళలా సహకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, మీసాల ఎల్లేష్, శ్రీకాంత్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాట శివకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయ రాజు, పెద్దిగారి స్వామి రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.




## పాన్ షాప్ ముసుగులో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్లో పాన్ షాప్ ముసుగులో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గత 20 సంవత్సరాలుగా ఒడిశా రాష్ట్రానికి చెందిన అజయ్ కుమార్ దాస్ (50) పాన్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా కథ కొంతకాలంగా ఒడిస్సా నుండి అక్రమంగా గంజాయి చాక్లెట్స్ తీసుకువచ్చి ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు అమ్ముతున్నాడు అన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 238 గంజాయి చాక్లెట్లను వీటి విలువ 1,270 ఉంటుంది. తనిఖీలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్లూస్ టీం సహాయంతో సోదాలు నిర్వహించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని పాన్ షాపును సీజ్ చేశారు. అజయ్ కుమార్ దాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రమాదవశాత్తు పరిశ్రమలో వ్యక్తి మృతి

**జిన్నారం మేజర్ న్యూస్:**





బొల్లారం పారిశ్రామికవాడలోనీ రాణె మద్రాస్ లిమిటెడ్ పరిశ్రమలో బీహార్ రాష్ట్రానికి చెందిన కృష్ణ సింగ్ (29) ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం 9 గంటలకు చోటు చేసుకుంది. సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గురువారం పరిశ్రమలో రేకులు మార్చుతుండగా పక్కనే ఉన్న వెంటిలేషన్ షీట్ నుండి ప్రమాదవశాత్తు సేఫ్టీ బెల్టు పెట్టుకోకపోవడం మృతుడు కృష్ణ సింగ్ పడిపోవడంతో అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందాడు. భద్రత ప్రమాణాలు పాటించ కపోవడంతోనే ఈ ఘటన జరిగిందని మృతుని గ్రామస్తుడు శివాజీ సింగ్ ఆరోపించారు. శివాజీ సింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## చలికి తట్టుకోలేక అనారోగ్యంతో వృద్ధుడు మృతి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో అనారోగ్యంతో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సీఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం... ఢిల్లీకి చెందిన మనోజ్ అనే వ్యక్తి (50-55) పలు అడ్డాలపై పనిచేస్తూ ఫుట్పాత్లపై నిద్రించేవాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చలికి తట్టుకోలేక మృతి చెందినట్లుగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని విచారించి వార్డు ఆఫీసర్ నయీమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి.

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు / కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ ... సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , జెడ్పీ సి ఈ ఓ జానకి రెడ్డి, డిపిఓ సాయి బాబా , ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిర్వాస్తు విద్యా పీఠం లో ఏర్పాటు కానున్న ప్రపంచం లో అతి పెద్ద నంది విగ్రహం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

నంది విగ్రహ పనుల పూజా కార్యక్రమం లో పాల్గొన్న జగ్గారెడ్డి



హిందూ, ముస్లిం, క్రిస్టియన్ తదితర మతాలకు సంబంధించిన ఆలయాలు, మసీదులు, ప్రార్థన మందిరాలు, ఇతర ధార్మిక కార్యక్రమాల కోసం సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి అవసరమైన నిధులు కేటాయించేలా చొరవ తీసుకుంటానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. త్వరలో సంగారెడ్డి నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉందని వివరించారు. సంగారెడ్డి మండలం ఫసల్వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రపంచంలోనే అతిపెద్ద నంది విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎర్దనూరు గుట్టల్లో అవసరమైన పెద్ద రాయి ఇందులో భాగంగా ఎర్దనూరు గుట్టల్లో అవసరమైన పెద్ద రాయిని కనుగొన్నారు. ఆ బండరాయిని సంగారెడ్డిలోని విద్యాపీఠానికి త్వరలోనే తీసుకొచ్చేలా పనులు ప్రారంభించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ పనులను పరిశీలించారు. నంది విగ్రహ నమూనాను ఈ సందర్భంగా జ్యోతిర్వాస్తు విద్యాపీఠం సిద్ధాంతి డాక్టర్ మహేశ్వర శర్మ ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధురాలికి అధికారుల అండ...

## జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి.
## వృద్ధ మహిళ ఆశ్రమానికి తరలింపు.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

సంగారెడ్డి పట్టణం లోని 23వ వార్డులో నివాసం లేక ఒంటరిగా జీవిస్తున్న అనాధ వృద్ధ మహిళ పరిస్థితిని స్థానికులు జిల్లా అధికారులు దృష్టికి తీసుకొని రావడంతో, అధికారులు వెంటనే స్పందించి వృద్ధ మహిళలకు ఆశ్రయం కల్పించారు. చలి తీవ్రత పెరుగుతున్న పరిస్థితుల్లో ఆమె ఆరోగ్యం ప్రమాదంలో పడకముందే చర్యలు తీసుకోవడం ప్రత్యేకంగా కొనియాడదగిన అంశం.

**అధికారుల చర్యలు.**

సంగారెడ్డి పట్టణంలోని 23వ వార్డులో వృద్ధ మహిళ పరిస్థితిని గమనించిన 23వ వార్డు మాజీ కౌన్సిలర్ కూన సంతోష్, టీ వై ఎస్ ఎస్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కూన వేణు ఈ విషయాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖకు తెలియజేశారు. సమాచారం అందుకున్న జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, తక్షణ చర్యలకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్‌ను ఆదేశించారు.

**వృద్ధ మహిళ ఆశ్రమానికి తరలింపు:**

జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని ఆమె వివరాలు సేకరించిన తర్వాత, అమీన్‌పూర్‌లోని మహిమ మినిస్ట్రీస్ నిర్వహిస్తున్న వృద్ధుల అనాధ ఆశ్రమానికి వృద్ధ మహిళను తరలించారు. అక్కడ మహిళకు అవసరమైన వైద్యం, భోజనం మరియు సంరక్షణ అందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కూన సంతోష్, టీ వై ఎస్ ఎస్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కూన వేణు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో బహుమతి ప్రధానం, వారోత్సవాల ముగింపు.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య మరియు కార్యదర్శి .సి.వసుంధర అధ్వర్యంలో నేడు "గ్రంథాలయంలో బహుమతి ప్రధానం, వారోత్సవాల ముగింపు" నిర్వహించడం జరిగింది. ఈరోజు గ్రంథాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు బి.సి.సంక్షేమ శాఖ అధికారి బి.జగదీశ్, రిటైర్డ్ మండల విద్యాధికారి అంజయ్య, బి.వి.యం. పాఠశాల కరేస్పాండెంట్ లింగా గౌడ్, మరియు బాలుర పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ, రాజకుమార్, బహుమతులు అందజేశారు. పోటీలలో సాహితీ పాఠశాల,కరుణ పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల,బాలుర ఉన్నత పాఠశాల,గాంధీ శతాబ్ది ఉన్నత పాఠశాల మరియు కళాశాల వారు బహుమతులు అందుకున్నారు. ఈరోజు మన గ్రంథాలయానికి మహ్మద్ షరీఫ్ ఉపాధ్యాయుడు గ్రంథాలయానికి "పద్య మంజూష, గురుదేవోభవ,నీరాజనం,మన షరీఫ్, వంటి తన స్వీయ రచన పుస్తకాలను బహూకరించడం జరిగింది. ఈరోజు ముగింపు కార్యక్రమంలో గాంధీ శతాబ్ది ఉన్నత పాఠశాల విద్యార్థినులు దేశభక్తీ పాటతో నృత్య ప్రదర్శన చేశారు. ముగింపు కార్యక్రమంలో అన్ని పాఠశాల,కళాశాల, బాలబాలికలకు ప్రశంశ పత్రముతో సహా బహుమతి ప్రధానం చేసి చివరిగా జనగణమన గీతాలాపనతో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ముగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.మరియు విద్యార్థిని,విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



